ఇన్సూరెన్స్ పేరుతో బురిడీ.. ఇద్దరు అరెస్ట్

సిటీబ్యూరో, జనవరి 28 (నమస్తే తెలంగాణ) : ఇన్సూరెన్స్ రెన్యువల్ పేరుతో అమాయకులను మోసం చేస్తున్న ఇద్దరు సైబర్ నేరగాళ్లను సీసీఎస్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. చెన్నైకి చెందిన బల్లారి పవన్‌కుమార్ స్థానికంగా నకిలీ కాల్‌సెంటర్‌ను నిర్వహిస్తుండగా.. కర్నూల్‌కు చెందిన సొదరి బస్వరాజ్ చోల ఎం.ఎస్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌కు చెందిన డాటాను పవన్‌కుమార్‌కు అందిస్తుంటాడు. దీంతో ఇన్సూరెన్స్ రెన్యువల్ చేసుకునే వారికి తాము చోల ఎం.ఎస్.జనరల్ ఇన్సూరెన్స్ నుంచి మాట్లాడుతున్నామంటూ ఫోన్లు చేసి అసలైన కంపెనీ ఎగ్జిక్యూటివ్స్‌గా నమ్మిస్తుంటారు. వీరి మాటలు నమ్మి బాధితులు వారు సూచించిన బ్యాంకు ఖాతాలో డబ్బులు డిపాజిట్ చేస్తుంటారు. ఇలా నగరానికి చెందిన ఓ బాధితుడికి ఫోన్ చేసి రూ.1,88,599 కొట్టేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఇన్‌స్పెక్టర్ కె.ప్రసాద్‌రావు నేతృత్వంలోని బృందం దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి ఏడు మొబైల్ ఫోన్లు, రెండు ల్యాప్ టాప్స్, 6 ఏటీఎం కార్డులు, 6 సిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు.

రివార్డు పాయింట్లు వాడుకోవాలంటూ..

బంజారాహిల్స్, జనవరి 28 : క్రెడిట్ కార్డు రివార్డు పాయింట్ల పేరుతో మోసం చేసి డబ్బులు కాజేసిన ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళితే.. బంజారాహిల్స్ రోడ్ నం.11లోని మిథిలానగర్‌లో నివాసముంటున్న రమణయ్య సమీపంలోని ప్రైవేటు ఆస్పత్రిలో పనిచేస్తుంటాడు. శనివారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి తాను ముంబాయిలోని యాక్సిస్ బ్యాంక్ హెడ్ ఆఫీసు నుంచి మాట్లాడుతున్నానని, మీ క్రెడిట్ కార్డుమీద వచ్చిన రివార్డు పాయింట్లను వాడుకోవాలని నమ్మబలికాడు. రివార్డు పాయింట్లను ఉపయోగించుకోవాలంటే తాను పంపిన లింక్ ఓపెన్ చేసి వివరాలు నమోదు చేసి ఓటీపీ ఎంటర్ చేయాలని సూచించారు. అతడి మాటలు నమ్మిన బాధితుడు లింక్ ఓపెన్ చేసి వివరాలు నమోదు చేయగానే అతడి అకౌంట్ నుంచి రూ.49,865 డ్రా అయ్యాయి. దీంతో తాను మోసపోయినట్లు గుర్తించి ఆదివారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఉద్యోగం ఇప్పిస్తానని 3 లక్షలు టోకరా

వెంగళరావునగర్, జనవరి 28 : ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి స్నేహితుడి నుంచి మూడున్నర లక్షలు కాజేసిన సంఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. కడప జిల్లాకు చెందిన చిన్న కొండ విష్ణువర్ధన్ రెడ్డి (31) వెంగళరావునగర్‌లో నివాసముంటూ ఓ రెస్టారెంట్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. ఏబీసీ ఐటీ సొల్యూషన్స్ కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికిన స్నేహితుడు రాజ్‌దీప్ రూ.3 లక్షల 50 వేలు తీసుకున్నాడు. నకిలీ జాబ్ ఆఫర్ లెటర్ పంపించాడు. ఇదంతా నకిలీదని తెలియడంతో బాధితుడు మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎక్కడో చంపేసి.. ఇక్కడ కాల్చేశారు

జవహర్‌నగర్‌లో గుర్తుతెలియని మృతదేహం

జవహర్‌నగర్, జనవరి 28 : గుర్తు తెలియని వ్యక్తిని ఎక్కడో చంపేసి.. ఇక్కడికి తీసుకువచ్చి పెట్రోల్ పోసి దహనం చేశారు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. కుషాయిగూడ ఏసీపీ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. బాలాజీనగర్ పరిధిలోని వికలాంగుల కాలనీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పక్కన ఉన్న నిర్మానుష్య ప్రదేశంలో దహనమైన మృతదేహం ఉన్నదని ఆదివారం ఉదయం సమాచారం అందుకున్న జవహర్‌నగర్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అదృశ్యం కేసులను పరిశీలిస్తున్నామని తెలిపారు. కేసు విచారణకు ఇప్పటికే 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు ముమ్మరం చేశామన్నారు.

మితిమీరిన వేగం.. విద్యార్థి దుర్మరణం

కల్యాన్‌రెడ్డి (ఫైల్)

దుండిగల్, జనవరి 28 : అర్ధరాత్రి మితిమీరిన వేగంతో అదుపుతప్పిన ఓ కారు పల్టీలు కొట్టడంతో ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఖమ్మం జిల్లాకు చెందిన జానకీరాం అలియాస్ మణి, ధనుష్, సిద్దిపేట్ పట్టణానికి చెందిన నాయిని కల్యాన్‌రెడ్డి(21) స్నేహితులు. జానకీరాం, కల్యాన్‌రెడ్డి మేడ్చల్‌లోని సీఎంఆర్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతూ కొంపల్లిలోని ఓ హాస్టల్‌లో ఉంటుండగా, ధనుష్ దుండిగల్‌లోని ఎంఎల్‌ఆర్‌ఐటీ కళాశాలలో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతూ కొంపల్లిలోని మరో హాస్టల్‌లో ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో జానకీరాం, ధనుష్ 10వ తరగతి క్లాస్‌మేట్స్. ఖమ్మం జిల్లాకు చెందిన శివసాయి, చందు అనే ఇద్దరు స్నేహితులు శనివారం కొంపల్లిలోని తమస్నేహితుల వద్దకు వచ్చారు. జానకీరాంకు చెందిన ఓ ఫ్లాట్ బాచుపల్లిలో ఉండగా ఐదుగురు కలిసి తన కారులో సాయంత్రం కొంపల్లి నుంచి బాచుపల్లికి చేరుకున్నారు. రాత్రి 12 గంటల వరకు పార్టీ చేసుకున్నారు. అనంతరం అక్కడి నుంచి అదే కారులో తిరుగు ప్రయాణమయ్యారు. మితిమీరిన వేగంతో ప్రయాణిస్తూ బౌరంపేట్ నుంచి బహదూర్‌పల్లి వెళ్లే మార్గంలో ప్రణీత్ ఫ్లోరేట్స్ సమీపంలోని మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి రోడ్డు పక్కనున్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టి, ఫల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో కారు వెనుక సీట్లో కూర్చున్న కల్యాన్‌రెడ్డి కారులో నుంచి ఎగిరిపడటంతో తలకు బలమైన గాయలు తగిలి అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ వైద్యశాలకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాద సమయంలో కారు నడుపుతున్న జానకీరాం ఫరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. స్వల్పంగా గాయపడిన ధనుష్, శివసాయి, చందు దవాఖానలో చికిత్స పొందుతున్నారు. కాగా మృతుడు కల్యాన్‌రెడ్డి తల్లిదండ్రులు మహేందర్‌రెడ్డి, కవిత దంపతులకు ఏకైక సంతానం కావడంతో దవాఖాన వద్ద వారి రోధనలు మిన్నంటాయి.

జాబ్‌కన్సల్టెన్సీ నిర్వాహకుడు..

ఏపీలోని ప్రకాశం జిల్లాకు చెందిన ఏడు కొండలు కొడుకు పగడాల మల్లికృష్ణ ఏడాది కిందట నగరానికి వచ్చి నగరశివారు దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని సారెగూడెంలో నెల రోజులుగా ఓ ఇంటిని అద్దెకు తీసుకుని అందులోనే జాబ్‌కన్సల్టెన్సీ నడుపుతున్నాడు. అయితే టిఫిన్, భోజనం మాత్రం గండిమైసమ్మ చౌరస్తాలోని జూస్ బాయ్స్ హాస్టల్‌లో చేస్తుంటాడు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం 10 గంటల ప్రాంతంలో మల్లికృష్ణ టిఫిన్ చేసేందుకు సారెగూడెం నుంచి తన స్కూటీపై గడిమైసమ్మ చౌరస్తాలోని హాస్టల్‌కు వస్తున్నాడు. అదే సమయంలో దుండిగల్ ఔటర్ రింగ్‌రోడ్డు వైపు నుంచి గండిమైసమ్మ చౌరస్తా వైపు వస్తున్న లారీ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్దకు రాగానే స్కూటీని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మల్లికృష్ణ కిందపడగా లారీ తలపై నుంచి పోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమీప బంధువు వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతుడికి ఇటీవలే పెండ్లి నిశ్చయమైందని, త్వరలోనే వివాహం జరిపేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

నిమ్స్‌లో రోగి ఆత్మహత్య

ఖైరతాబాద్, జనవరి 28 : ఇన్‌పేషెంట్ వార్డులో చికిత్స పొందుతున్న రోగి దవాఖాన పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలోని నిమ్స్ దవాఖానలో ఆదివారం చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం... ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం, వైలక్ష్మిపురం గ్రామానికి చెందిన ఎ.అచ్చయ్య అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ దవాఖానలో చేరాడు. ఈ నెల 19న సర్జరీ నిర్వహించగా స్పెపాలిటీ బ్లాక్‌లోని ఇన్‌పేషెంట్ వార్డులో చికిత్స పొందుతున్నాడు. మరికొద్ది రోజుల్లో డిశ్చార్జి కావాల్సి ఉండగా, ఆదివారం తెల్లవారుజామున 3:15గంటల ప్రాంతంలో కిటికీ నుంచి కిందకు దూకి తీవ్రంగా గాయపడ్డాడు. ఎమర్జెన్సీ వార్డుకు తరలించి చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. కొడుకు గురునాథం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉరివేసుకొని సాఫ్ట్‌వేర్ ఇంజినీర్..

బండ్లగూడ, జనవరి 28 : ఓ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ పులి యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం.. సైనిక్‌పురి ప్రాంతానికి చెందిన అతిథి భరద్వాజ్ (30) సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తూ.. అత్తాపూర్‌లోని హ్యాపీ హోమ్ ఫార్చున్ అపార్ట్‌మెంట్‌లో అద్దెకు ఉంటుంది. ఆదివారం తెల్లవారుజామున తన ఫ్లాట్‌లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చైనా మాంజాతో బాలుడికి గాయాలు

మన్సూరాబాద్, జనవరి 28 : చైనా మాంజా మరో బాలుడిని ప్రాణాపాయ స్థితిలోకి నెట్టింది. తల్లిదండ్రులతో కలిసి బైక్‌పై వెళ్తున్న బాలుడి గొంతుకు మాంజా తాకడంతో గొంతు వద్ద బలంగా తెగి తీవ్ర రక్తస్రావమైంది. ఆ బాలుడి తల్లిదండ్రుల కథనం ప్రకారం.. మన్సూరాబాద్ పోచమ్మ దేవాలయం సమీపంలో టి.శ్యామ్, త్రివేణి దంపతులు నివాసముంటున్నారు. కాగా కూరగాయలు కొనేందుకు ఆదివారం సాయంత్రం కుమారుడు అంజనీకుమార్ (20 నెలలు)తో కలిసి ఇంటి నుంచి బైక్ పై బయలుదేరారు. శ్యామ్ బైక్ నడుపుతూ అంజనీకుమార్‌ను ముందు కూర్చోబెట్టుకున్నాడు. ఈ క్రమంలో మన్సూరాబాద్ – సహారా రోడ్డులోని పోచమ్మ దేవాలయం దాటిన తర్వాత గాలిపటం ఎగురవేసే చైనా మాంజా ఒక్కసారిగా బాలుడి మెడకు తాకగా గొంతు వద్ద స్వల్పంగా కట్ అయ్యింది. గమనించిన తల్లిదండ్రులు బాలుడిని దవాఖానకు తరలించారు. చికిత్స నిర్వహించిన వైద్యులు ప్రాణాపాయం ఏమీ లేదని తెలిపారు.

రహ్మత్‌నగర్‌లో పట్టపగలు చోరీ

వెంగళరావునగర్, జనవరి 28 : పట్టపగలు ఇంట్లోకి చొరబడి బీరువాలోని 11తులాల బంగారు నగలు దోచుకెళ్లిన సంఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. అమెజాన్ కంపెనీలో సెక్యూరిటీ విభాగంలో పనిచేసే సుజాత తమ కుటుంబంతో కలిసి రహ్మత్‌నగర్‌లోని హనుమాన్ దేవాలయం సమీపంలో నివాసముంటుంది. ఉదయం ఇంటికి తాళం వేసి తాళంచెవి షూస్‌లో పెట్టి వెళ్లింది. సాయంత్రం డ్యూటీ నుంచి తిరిగి వచ్చే సరికి ఇంట్లోని బీరువాలో దాచిన 11 తులాల బంగారం కనిపించలేదు. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆల్ఫా హోటల్‌లో బాంబు ఉందంటూ..

బేగంపేట్, జనవరి 28 : సికింద్రాబాద్ ఆల్ఫా హోటల్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో బాంబులు పెట్టారని పోలీసులకు తప్పుడు సమాచారం అందించి బెదిరింపులకు పాల్పడిన నిందితుడిని మార్కెట్ పోలీసులు అరెస్ట్ చేశారు. మార్కెట్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... ఖమ్మం జిల్లాకు చెందిన గౌస్ పాషా(39) జగద్గిరిగుట్టలో నివాసముంటూ కూకట్‌పల్లిలోని హ్యాపీ హోటల్‌లో కుక్‌గా పని చేస్తున్నాడు. శనివారం రాత్రి ఖమ్మంలో ఉన్న గౌస్ పాషా 100కు డయల్ చేసి సికింద్రాబాద్ ఆల్ఫా హోటల్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో బాంబులు పెట్టినట్టు గుర్తు తెలియని వ్యక్తులు చర్చించుకుంటున్నారని పోలీసులు వస్తే తాను చూపిస్తానని ఫోన్ చేశాడు. దీంతో మార్కెట్ పీఎస్ నుంచి ఎస్సై కిషన్ యాదవ్‌తో పాటు సీసీఎస్ పోలీసులు, బాంబుస్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు ఆల్ఫా హోటల్ ప్రాంతానికి చేరుకొని తనిఖీలు చేపట్టారు. తిరిగి నిందితుడికి పోలీసులు ఫోన్ చేయగా స్విచ్ఛాప్ వచ్చింది. దీంతో ఫేక్ కాల్‌గా నిర్ధారించుకున్న పోలీసులు నిందితుడి గురించి ఆరా తీశారు. సాంకేతిక పరిజ్ఞానంతో ఉత్తర మండలం డీసీపీ రోహిణి నేతృత్వంలో ఎట్టకేలకు ఖమ్మంలో పట్టుకున్నారు. అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

పేకాట శిబిరంపై దాడి.. 9 మంది అరెస్ట్

బంజారాహిల్స్,జనవరి 28: అపార్ట్‌మెంట్‌లో ప్లాట్‌ను అద్దెకు తీసుకొని పేకాట శిబిరం నిర్వహిస్తున్న మహిళతో సహా తొమ్మిది మంది పేకాటరాయుళ్లను బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే..విజయవాడకు చెందిన కావూరి శైలజ, రహ్మత్‌నగర్‌కు చెందిన ఎస్.తిరుపతిగౌడ్‌తో కలిసి బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లోని విన్సర్ ప్యాలెస్ అపార్ట్‌మెంట్‌లో ప్లాట్ నంబర్ 101ను అద్దెకు తీసుకుని పేకాట శిబిరం నిర్వహిస్తోంది. సమాచారం అందుకున్న బంజారాహిల్స్ పోలీసులు శనివారం రాత్రి ప్లాట్ మీద దాడులు నిర్వహించారు. నిర్వాహకులు శైలజ,ఎస్. తిరుపతి గౌడ్‌తో పాటు పేకాడుతున్న వెంగళరావునగర్‌కు చెందిన భూపతిరాజు నారాయణరాజు, బంజారాహిల్స్‌కు చెందిన బి.ఉమేష్‌బాబు, జీడిమెట్ల అపురూప కాలనీకి చెందిన వి.జానకిరామయ్య, నిజాంపేటకు చెందిన ఐ.శివారెడ్డి, రహ్మత్‌నగర్‌కు చెందిన బాల సుబ్రమణ్యం, చైతన్యపురి కాలనీకి చెందిన పెసరకాయల విజయ, రహ్మత్‌నగర్‌కు చెందిన వి.రవి అనే వ్యక్తులను అరెస్ట్ చేసి పోలీసులు వారి వద్ద నుంచి రూ.62,700 నగదు, 9సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సెల్‌ఫోన్ తీసుకున్నాడని కత్తులతో దాడి.. యువకుడు మృతి

బడంగ్‌పేట, జనవరి 28 : సెల్‌ఫోన్ తీసుకున్నాడని ఓ యువకుడిపై కత్తులతో దాడిచేసి హతమార్చిన సంఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. బాలాపూర్ సీఐ వెంకట్ రెడ్డి కథనం ప్రకారం.. మయన్మార్ నుంచి వచ్చిన ఇబ్రహీం(28) తన భార్య, రెండు నెలల పాపతో కలిసి బాలాపూర్‌లో నివాసముంటున్నాడు. స్క్రాప్ వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోశిస్తున్నాడు. ఇదిలా ఉండగా వాదియోసలామ్ ప్రాంతానికి చెందిన ఆసీప్ ఇంట్లో ఇబ్రహీం కొద్ది రోజుల పాటు అద్దెకు ఉండి ఇటీవల కాలీ చేసి మరో ప్రాంతంలో ఉంటున్నాడు. అద్దెకు ఉన్న సమయంలోనే ఇబ్రహీం సెల్‌ఫోన్‌ను ఆసీప్ లాక్కున్నాడు. ఈ క్రమంలో ఇద్దరిమధ్యన మాటామాట పెరగడంతో ఆసీప్ మరో వ్యక్తి కయ్యింతో కలిసి కత్తులతో దాడిచేసి గాయపర్చారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలికి చేరుకొని తీవ్ర గాయాలైన ఇబ్రహీంను చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

యువకుడు ఆత్మహత్య

మల్కాజిగిరి, జనవరి 28 : ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. సూర్యనగర్ కాలనీకి చెందిన శివప్రసాద్(25) కారు డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. శనివారం రాత్రి ఇంట్లో ప్యాన్‌కు ఉరి వేసుకుని మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఏడవ అంతస్తులో ఏసీ రిపేర్ చేస్తూ కిందపడి ..

బండ్లగూడ, జనవరి 28 : ఏడో అంతస్తు నుంచి కిందపడి ఓ యువకుడు మృతిచెందిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. శివరాంపల్లిలోని కెన్ వర్త్ అపార్ట్‌మెంట్ ఏడో అంతస్తులో ఆదివారం ఏసీ మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు టెక్నీషియన్ మహ్మద్ సమ్మద్ (32) కింద పడ్డాడు. తీవ్రంగా గాయపడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనుమతి లేని మెడికల్ షాపులు సీజ్

సిటీబ్యూరో, జనవరి 28(నమస్తే తెలంగాణ) : అనుమతి లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న మెడికల్ షాపులపై డ్రగ్ కంట్రోల్ అధికారులు కొరడా జులిపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే... ఫలక్‌నుమాలోని జంగమ్మెట్ ప్రాంతానికి చెందిన కె.అచ్చుతారెడ్డి స్థానికంగా ఉన్న షబానా క్లినిక్ పక్కన ఎలాంటి అనుమతి లేకుండా మెడికల్‌షాప్ నిర్వహిస్తున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న డీసీఏ అధికారులు ఆదివారం మెడికల్‌షాప్‌పై దాడులు జరిపి అనుమతి లేకుండా అక్రమంగా విక్రయిస్తున్న 1.20లక్షల విలువ చేసే 40రకాల మందులను స్వాధీనం చేసుకుని, మెడికల్‌షాప్‌ను సీజ్ చేశారు. అదేవిధంగా మెదక్ జిల్లాకు చెందిన డి.శ్రీనివాస్ ఆర్ఎంపీ డాక్టర్‌గా చలామని అవుతున్నాడు. ఈ క్రమంలో మెదక్‌జిల్లా, శివంపేట మండలం, కొత్తపేట గ్రామంలో క్లినిక్‌ను నిర్వహిస్తున్నాడు. అంతటితో ఆగకుండా క్లినిక్‌లో అనుమతి, అర్హత లేకుండా ఔషదాలను సైతం విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న డీసీఏ అధికారులు ఆదివారం సదరు క్లినిక్‌పై దాడులు జరిపి అక్రమంగా విక్రయిస్తున్న రూ.70వేల విలువ చేసే 41రకాల ఔషదాలను సీజ్ చేశారు.

అడ్రస్ అడిగి.. చైన్‌తో పరార్

నేరేడ్‌మెట్, జనవరి 28 : అడ్రస్ అడిగి వృద్ధురాలి మెడలోని 3.50 తులాల బంగారు గొలుసును తెంచుకొని పోయిన ఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. నేరేడ్‌మెట్ డీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. కృపాకాంప్లెక్స్ సమీపంలో నివాసముంటున్న విజయలక్ష్మి (76) ఆదివారం ఉదయం 5:20 గంటల సమయంలో ఇంటిముందు ముగ్గులు వేస్తుండగా గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి అడ్రస్ అడుగుతూ మాటల్లో దించారు. ఒకరు వృద్ధురాలి కిందపడేసి గొలుసును లాక్కొని పారిపోయారు. దీంతో బాధితురాలు నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ఛార్జ్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313874

WATER PROOFING

★SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-319189

శ్రీ సాయి భవాని వాటర్ ప్రూఫింగ్

★టెర్రస్, సీలింగ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజ్ అయినా కెమికల్స్‌వే, 10 సం।। గ్యారంటీగా చేయబడును. ఫోన్: 9948270898. NT-319236

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319663

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319651

LIC AGENCY

★మీరు LIC ఏజెన్సీ తీసుకొని అనతికాలంలోనే సొంత ఇల్లు+ కారు, మంచి ఆదాయం సంపాదించవచ్చు. ఆసక్తి గల గృహిణి, రిటైర్డ్, VRS, టీచర్స్, చిట్స్, పోస్టల్, మ్యూచువల్ ఫండ్ ఏజెంట్స్ అదనపు ఆదాయం కొరకు సంప్రః ఎ.వి.సుబ్బారావు: 9703606699. NT-319310

HOME TUTIONS

★Class Room and Home Tuitions: 6th to 10th, 11th, 12th Class, Inter, EAMCET, NEET, IIT etc., Welcome Home Tutors. Contact: D.Manohar. 9701004500. NT-313876

OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థనందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం।। వైద్య, భోజనం, వసతి, ECIL, Hyd. సంప్రః 9949520296, 7981467036, 9700006699. NT-319227

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 19/04-రామేశ్వరం 24 క్షే।।; ★కాశీ యాత్ర-13/03, 23/03, 18/04, 23/04, 04/05, 19/05, 23/05, 02/06; ★ముక్తినాథ్ యాత్ర-28/03, 25/04; ★చార్‌ధామ్-12/05, 23/05, 26/05; ★అమరనాథ్-02/07, 16/07 @ 9908844377. NT-313879

PLOT FOR SALE

★Shankarpally R1 Zone Semi Commercial 2600 Sq.yds. per sq.yard 60,000/-, 40 Feet Road. Ph: 9347768712, 8008007786. NT-96011

PLOT FOR SALE

★యాచారం మూల @ సాగర్ హైవేకి 2 Km. దూరంలో రోడ్ ఫేసింగ్, DTCP లేఅవుట్‌లో గ్రీన్ సిటీ. చ।।గ।। కేవలం: 6,999/-. వైష్ణవి హౌసింగ్. Ph: 7330556666. NT-108

★బీబీ నగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA Open Plots తక్కువ ధరలో కలవు. RERA అప్రూవ్డ్ & Bank లోన్ 60% కలదు. సంప్రః 6309771255 NT-320380

★హైదరాబాద్-విజయవాడ హైవే అతి దగ్గర కొయ్యగూడెంలో HMDA వెంచర్‌లో CC రోడ్స్‌తో ఓపెన్ ప్లాట్స్ అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. Ph: 9440919381 / 9700363377. NT-313875

★షాద్‌నగర్ టౌన్‌కి అతి సమీపంలో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన DTCP/RERA (LP. 226/2023/H) వెంచర్‌లో అన్ని సదుపాయాలతో డైరెక్ట్ కంపెనీనందు ప్లాట్లు గజం: 7,499/- & 9,999/-. ఫ్రీ విజిట్స్: 8897390163. NT-319813

★100 ఫీట్ల రోడ్ ఫేసింగ్‌తో HMDA & RERA వెంచర్ @ ఆదిభట్ల TCS, కొంగరకలాన్ పాక్స్‌కాన్, రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు దగ్గరలో విల్లా ప్లాట్లు కలవు. 9052096001. NT-319348

★ఇబ్రహీంపట్నంనందు HMDA, RERA అప్రూవల్‌తో డెవలప్ చేయబడిన వెంచర్‌నందు ప్లాట్లు అమ్మకమునకు కలవు. 150 & 181 గజాల ప్లాట్లు కలవు. 9381239765, 8179212346. NT-313993

HMDA PLOTS

★విజయవాడ హైవేని ఆనుకొని Choutuppal దగ్గరలో 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజి. ఆ।।డె।। Bank Loan. Ph: 9989032598. NT-319702

PROPERTY FOR SALE

★3 BHK Semi-furnished Flat for Sale: Shweta Aryan Complex, Block-A, 1950 Sq.ft., West Facing, Gated Community with all Amenities, 1.25 Cr. Negotiable. Pipe Line Road, Jeedimetla, Hyderabad, Mob: 9573145740, 9618517952. NT-08535

HOUSE FOR SALE

★HMDA Layout INDP Houses 167 Sq.yds. 72L, 1290 Sft. Ready to occupy, WGL H/W, Annojiguda, ORR Service Rd. to 500 Mters. at Ghanapur. 9348101666 / 9966066662. NT-313881

WANTED

jobs Apply Now!

★ప్రముఖ కంపెనీలో Job చేయుటకు Any మార్కెటింగ్ రంగంలో అనుభవం కలిగిన MMలు, GMలు కావలెను. Fixed Salary + Incentives ఇవ్వబడును. Age: 21 సం।। to 40 సం।। Cont: 9912626799. NT-319244

★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ, హబ్సిగూడలో మార్కెటింగ్ చేయుటకు Team లీడర్లు & ఏజెంట్లు కావలెను. శాలరీ & ఇన్సెంటివ్ కలదు. సంప్రః 9666554948. NT-313197

★Wanted Air Vessels MS/SS Tanks Designer.